రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com
ప్రకాశం జిల్లా వార్తలు
మంగళవారం | 21-4-2026 ప్రకాశం సంపుటి: 3 సంచిక: 651 పేజీలు: 2 వెల : రూ.7







# హ్యాపీ బర్త్ డే.. సీఎం సార్

✳ ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలోకందుకూరులో అట్టహాసంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుక
✳ పార్టీ కార్యాలయం, అన్న క్యాంటీన్ లో కేక్ కటింగ్ ✳ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

**కందుకూరు, ఏప్రిల్ 20 (జాతీయ వార్త):** ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదినం సందర్భంగా, కందుకూరులో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం ఏర్పడింది. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి వేడుకలను ప్రారంభించారు. భారీ కేక్ కట్ చేసి, నేతలకు తినిపించారు. చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తరతరాలు గుర్తుంచుకునే గొప్పనేత చంద్రబాబు: ఎమ్మెల్యే నాగేశ్వరరావు

తెలుగునేల చిరస్థాయిగా గుర్తుంచుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి భవిష్యత్తుకు రూపకల్పన చేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రం విడిపోయిన సందర్భంలో, బాబు ప్రజల కోసం పడిన కష్టం మరువలేమన్నారు. ఆయన ఇచ్చిన ఒక్క పిలుపుతో 33 వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేస్తే, జగన్మోహన్ రెడ్డి కక్షగట్టి అమరావతి నాశనానికి కుట్ర పన్నారని విమర్శించారు. సీనియర్ రాజకీయ వేత్తగా, భవిష్యత్తును సరిగ్గా అంచనా వేయగలిగే దార్శనికుడిగా చంద్రబాబు గారి అనుభవం... జగన్ లాంటి రాక్షసుల నుంచి మనల్ని కాపాడుతోందన్నారు. జగన్ హయాంలో పారిపోయిన కంపెనీలు, పెట్టుబడులు, తిరిగి చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రానికి వస్తున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. అమరావతి, పోలవరం, ఐటీ కంపెనీలు, పోర్టులు.. ఇలా అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం చంద్రబాబునాయుడు కే సాధ్యమన్నారు. గత ఏడాది ఆయన కందుకూరు వచ్చినప్పుడు, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 50 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రస్తావించారు. కందుకూరు పట్టణ రూపురేఖలు మారడానికి ఆయనే కారణమన్నారు. చంద్రబాబు సారధ్యంలో, రాష్ట్రం మరింత బలమైన ఆర్థిక, పారిశ్రామిక శక్తిగా తయారు కాబోతోందని అన్నారు.

## చలివేంద్రం ప్రారంభం..

పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు.

## అన్నక్యాంటీన్ వద్ద..

చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీ నేతలతో కలిసి అన్న క్యాంటీన్ వద్ద భారీ కేక్ ను ఎమ్మెల్యే నాగేశ్వరరావు కట్ చేశారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్ కు రూ.76,000 విరాళం అందించారు. అలాగే పిడికిటి వెంకటేశ్వర్లు 27 వేలు, ఉప్పుటూరి శ్రీనివాసరావు 25 వేలు, అల్లం వెంకటేశ్వర్లు 7,600 రూపాయలు విరాళం ఇచ్చారు.

## ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

ఆ తర్వాత కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించడంతోపాటు రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలిగేలా ఆయనకు ఆశీర్వచనాలు అందించాలని ఈ సందర్భంగా నేతలు రోగులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకటరమణయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, షేక్ సలాం, షేక్ రూబీ, చదలవాడ కొండయ్య, వడ్డేళ్ల రవిచంద్ర, ఉన్నం కొండలరావు, కూనం నరేంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు, రెబ్బవరపు మాల్యాద్రి, పొడపాటి మహేష్, ముచ్చు శ్రీను, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ మున్నా, ముచ్చు రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పరిపాలనాదక్షుడు

✳ అభివృద్ధి, సంక్షేమం.. ఆయనకు రెండు కళ్లు ✳ తెలుగువారి ఖ్యాతిని చంద్రబాబు విశ్వవ్యాప్తం చేశారు ✳ చంద్రబాబు నాయకత్వ పటిమ, పోరాట స్ఫూర్తి, పాలనదక్షత, ఆర్థిక సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధి చిహ్నాలు ✳ పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు ✳ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ✳ కొండపి నియోజకవర్గంలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**సింగరాయకొండ, ఏప్రిల్ 20 (జాతీయ వార్త):** మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో కొండపి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సింగరాయకొండ కొండ, పొన్నలూరు, కొండపిలో జరిగిన సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సింగరాయకొండ అన్న క్యాంటీన్లో మంత్రి పేదలకు భోజనం వడ్డించిన అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సతీమణి భువనేశ్వరి రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లకు రూ. 76 లక్షల విరాళం అందజేసి ఒక రోజు పేదల ఆకలి తీర్చారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్న పాలన దక్షుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అయితే తెలుగువారి ఆత్మవిశ్వాసాన్ని విశ్వవ్యాప్తం చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. చంద్రబాబు నాయకత్వ పటిమ, పోరాట స్ఫూర్తి, పాలనదక్షత, ఆర్థిక సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధి చిహ్నాలని, పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు, పి4 విధానం దీర్ఘ దృష్టి నాయకత్వానికి నిదర్శనమన్నారు. నాడు అలిపిరిలో 23 క్లైమోర్ మైన్లు పేల్చినా మృత్యుంజయుడిగా వెంకటేశ్వరుని ఆశీస్సులతో తిరిగి వచ్చి పాలన సాగిస్తున్న ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.




జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

## ప్రకాశం



## గమిటిరాయి వివాదంపై చర్చ

**లింగసముద్రం, ఏప్రిల్ 20 (జాతీయ వార్త):** వారం రోజుల నుండి రెండు వర్గాలమధ్య వివాదాస్పంగా మారిన గమిటిరాయి వ్యవహారాన్ని పరిష్కరించేందుకు రెవిన్యూ,పోలీసు, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారు. లింగసముద్రం పంచాయతీలోని వాకమళ్లవారిపాలెం గ్రామస్థులకు, జంపాలవారిపాలెం ఎస్సీ కాలనీవాసులకు గమిటిరాయి ఏర్పాటులో తీవ్ర వివాదం ఏర్పడింది. ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ: పాఠశాల పక్కనే ఉన్న అంతర్గత రోడ్డుపై వాకమళ్లవారిపాలెం గ్రామస్తులు గమిటిరాయి ఏర్పాటుకు ఒరలు నిర్మించారు. అయితే ఇక్కడ గమిటిరాయి ఏర్పాటు చేస్తే తమ కాలనీకి అరిష్టమని, తమకు కీడు జరిగే ప్రమాదముందని కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ రాయిని రోడ్డుకు ఉత్తరం వైపున ఏర్పాటు చేస్తే తమ గ్రామానికి చెందిన 10 ఇండ్లు తమలో కలవకుండా ఉంటాయని వాకమళ్లవారిపాలెం గ్రామస్థులు చెప్పారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడింది. దీనిపై ఆదివారం రాత్రి కూడా ఇరువర్గాల మధ్య చర్చలు జరిగాయి. అయితే ఇది కాస్తా వాగ్వివాదానికి దారి తీసింది.దీంతో ఎస్సై రాంబాబు, పోలీసులు వచ్చి ఇరు వర్గాలను అక్కడ నుండి పంపించి వేశారు. ఈ విషయం తెలిసిన తహసీల్దార్ ఎం హనుమాయమ్మ, వారి సిబ్బంది, గుడ్లూరు సీఐ నరేష్ కుమార్ వారి సిబ్బంది. పంచాయతీ అధికారులు సోమవారం ఉదయం 11 గంటలకు సంఘటనా స్థలం వద్దకు చేరుకొని రికార్డులు పరిశీలించారు. ఇరువర్గాల నుండి కొంతమందిని, వారు పక్కనే ఉన్న పాఠశాలలో సమావేశపరిచి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇరువర్గాలు సామరస్యంగా మాట్లాడుకొని ఏకాభిప్రాయానికి రావాలని సీఐ నరేష్ కుమార్ చెప్పారు. ఇరువర్గాలు చాలాసేపు చర్చించినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో సీఐ నరేష్ కుమార్ సిద్ధాంతిని రప్పిస్తే, ఆయనతో కూడా మాట్లాడి. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అప్పటి వరకు ఇరువర్గాలు ప్రశాంతంగా ఉండాలన్నారు. ఇరువర్గాలు ఏకాభిప్రాయానికి రాకపోతే రెవిన్యూ రికార్డుల ప్రకారం ఇది ప్రభుత్వ రోడ్డు అని, ఈ ఒరల వద్దకు ఎవరూ పోకుండా నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని సీఐ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు జి.రాంబాబు, మండినాయుడు, ఏస్సై బ్రహ్మయ్య, ఆర్ఎస్ఐ ఎం రమణయ్య, మండల సర్వేయరు రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి మాధవ రావు, సర్వేయరు వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీలు గుర్తులేదా?



**ఉలవపాడు, ఏప్రిల్20 (జాతీయ వార్త):**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు గుర్తుంది కానీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, బీసీలకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ ఇస్తానన్నారు మర్చిపోయారా అని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రశ్నించారు . అధికారంలోకి రావడానికి 50 సంవత్సరాలకే పెన్షన్ అని ప్రకటించి రెండేళ్లు అయినా అమలు చేయడం లేదన్నారు. పేదల భూములు ఎక్కడ ఉంటే అక్కడ బడాబడా పారిశ్రామికవేత్తల కట్టబెడుతూ అభివృద్ధి చేస్తున్నాను రాష్ట్రాన్ని అని గొప్పలు చెప్పుకోవటం తప్ప ప్రజలకు చేసినది ఏమీ లేదన్నారు. బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని చెప్పుకునే ముఖ్య మంత్రి గారికి బీసీ రక్షణ చట్టం గాలికి వదిలేశారన్నారు. అభివృద్ధి అంటే అమరావతి ఒక్కటే కాదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి తప్ప ప్రజలను మోసం చేయకూడదని అన్నారు. వెంటనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఆందోళన కార్యక్రమాలు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుందని శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు

## ఉలవపాడు విద్యార్థుల ఎంపిక


**ఉలవపాడు, ఏప్రిల్20 (జాతీయ వార్త):**ఉలవపాడు, ఏప్రిల్ 20 (జాతీయ వార్త): దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఒంగోలులో జరిగిన జాబ్ మేళాలో ఉలవపాడు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు చెన్నై లోని 'ఏఫిసైన్సీ అకౌంట్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్' కు ఎంపికయ్యారు. ఎంపికైన బి.నవీన్, డి. రవితేజ, ఏ. అఖిల్ ను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి. సుజాత అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.




# కందుకూరు ప్రగతికి సంపూర్ణ సహకారం

- నుడా చైర్మన్ కోటంరెడ్డి
- ఎమ్మెల్యే నాగేశ్వరరావు ధ్యాస అంతా అభివృద్ధిపైనే
- కందుకూరులో ఇంత మార్పును ఊహించలేదు
- ఎన్టీఆర్ సర్కిల్ - అంకమ్మగుడి మధ్య రోడ్డు అభివృద్ధికి 10 కోట్లు కేటాయిస్తామని హామీ
- 4.27 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన కోటంరెడ్డి, ఇంటూరి
- 122 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు - మీసాలా ఇంటూరి
- చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్





**కందుకూరు, ఏప్రిల్ 20 (జాతీయ వార్త):** కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఇప్పటికే పట్టణంలో 21.5 కోట్ల రూపాయల పనులకు నిధులు మంజూరు చేశామని, ఇకపై అధికంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. 4.27 కోట్ల రూపాయల నుడా నిధులతో నిర్మించబోతున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో కలిపి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్, కోవూరు రోడ్డు సాయి నగర్ ఏడవలైను, సింగరాయకొండ రోడ్ లో అంకమ్మ తల్లి పెట్రోల్ బంకు వద్ద నేతలు శిలాఫలకాలను ఆవిష్కరించారు. చివరిగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మీడియాతో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ 22 నెలల కాలంలో కందుకూరులో ఊహించని అభివృద్ధిని ఈరోజు ప్రత్యక్షంగా చూశానన్నారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్ చూస్తుంటే... హైదరాబాదులో ఉన్నామా అనే విధంగా అనుభూతి కలిగిందన్నారు. యువకుడైన ఇంటూరి నాగేశ్వరరావు, పట్టుదలతో నిధులు సాధిస్తూ పట్టణ రూపురేఖలను మార్చారని మెచ్చుకున్నారు. పట్టణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో రాష్ట్ర భవిష్యత్తు మారబోతోందని శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరిక మేరకు, పట్టణంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం నుంచి అంకమ్మ తల్లి గుడి వరకు వెళ్లే పాత బైపాస్ రోడ్డు వెడల్పు, అభివృద్ధికి త్వరలో 10 కోట్లు కేటాయిస్తామని కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి హామీ ఇచ్చారు. మొత్తంగా ఇంటూరి నాగేశ్వరరావు సూపర్ గా పనిచేస్తున్నారని, కందుకూరు నియోజకవర్గం అతిత్వరలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందటం ఖాయమని శ్రీనివాసులు రెడ్డి ప్రశంసించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే రెండు కోట్ల రూపాయల నుడా నిధులతో డ్రైనేజీ కాలువల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. తాజాగా సిసి రోడ్ల నిర్మాణానికి 10 కోట్లు మంజూరు కాగా టెండర్లు పూర్తయ్యాయని చెప్పారు. అలాగే ఎంఐజి లేఅవుట్ అభివృద్ధికి 9.5 కోట్లు కేటాయించినందుకు కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి ఎమ్మెల్యే గారు ధన్యవాదాలు తెలిపారు. ఒకవైపు నుడా, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మున్సిపాలిటీలో తాను ఎమ్మెల్యేగా గెలిచాక, మొత్తం 122 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు నాగేశ్వరరావు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలందరి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నేతలు భారీ కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్టీ నేతలు కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీను, చిలకపాటి మధు, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ మున్నా, రాయపాటి శ్రీనివాసరావు, సవిడిబోయిన వెంకటకృష్ణ, వడ్డేళ్ళ రవిచంద్ర, గడ్డం మాలకొండయ్య, గుల్లా సుధాకర్, కల్లూరి శైలజ, అహ్మద్ బాషా, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**ఉలవపాడు, ఏప్రిల్ 20 (జాతీయ వార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 జన్మదిన వేడుకలు సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నేతలు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546